RNI-TELTEL/2017/72695

17 సెప్టెంబర్ 2023

# శుభ తెలంగాణ

ఆదివారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :194

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.



### బీజేపీ నేతలకు సిగ్గూశరం ఉంటే కృష్ణాలో

## వాటా తేల్చమని మోదీని అడగాలి

కొల్లాపూర్‌కు వరాల జల్లు.. పాలిటెక్నిక్ కాలేజీ మంజూరు చేస్తాం

పిచ్చోళ్ల మాటలు పట్టుకుంటే వైకుంఠం ఆటలో పెద్దపాము మింగినట్లయితది..!

- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతుల పథకాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్
- కాళేశ్వరం, పాలమూరు, సీతారామ పూర్తయితే వజ్రపుతునకే : కేసీఆర్
- పాలమూరు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది
- కృష్ణా నదిలో నీటి వాటా తేల్చడం చేతకాని దద్దమ్మ కేంద్ర బీజేపీ ప్రభుత్వం
- గత 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో
- మహబూబ్ నగర్ కు ఒక్క మెడికల్ కాలేజీ ఇయ్యలే..
- ఇప్పుడు 5 మెడికల్ కాలేజీలు పెట్టుకున్నాం

వివరాలు 2లో..

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో ఆయన హస్తం గూటికి చేరారు. తుమ్మలకు పార్టీ కండువా కప్పి ఖర్గే కాంగ్రెస్ పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. తుమ్మల చేరిక కార్యక్రమంలో కర్ణాటక సీఎం సిద్దరామయ్య, కేసీ వేణుగోపాల్, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఇక, తుమ్మల నాగేశ్వరరావు

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు హోంమంత్రి అమిత్‌షా



హైదరాబాద్(శుభ తెలంగాణ): హైదరాబాద్ విమోచన దినోత్సవంలో పాల్గొనేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్ చేరుకున్నారు.. శంషాబాద్ ఎయిర్ పోర్టులో దిగిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, ఎంపీ అర్వింద్, ఇతర బీజేపీనేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్ పోర్టు నుంచి జూబ్లీహిల్స్ లోని గాయత్రి హిల్స్ సీఆర్ పీఎఫ్ హెడ్

వివరాలు 2లో..

## ఓటుకు డబ్బులు ఇచ్చినవాడే రేపు ఉచిత పథకాలకు ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తాడు

ఓటర్లు, నేతలపై ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు

ఓటును అమ్ముకునే ప్రజలు అవినీతిపరులేనని వెల్లడి

ఓటును కొనుక్కునే నేత కూడా అవినీతిపరుడేనని వ్యాఖ్యలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ ఆసక్తిక ర వ్యాఖ్యలు చేశారు. ఓటును అమ్ముకునే వారు అవినీతిపరులేనని, అలాంటి అవినీతిపరుల ఓట్లతో గెలిచిన నేతను హరిశ్చంద్రుడు అని ఎలా అంటామని అన్నారు. ఓటరు అవినీతిపరుడైతే, ఓటును కొనుక్కునే రాజకీయ నేత కూడా అవినీతిపరుడేనని పేర్కొన్నారు. ఓటుకు డబ్బులు ఇ చ్చిన నేతలే, రేపు గెలిచాక ఉచిత ప్రభుత్వ పథకా లకు ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తారని ప్రశాంత్ కిశోర్ వెల్లడించారు. యథా ప్రజా తథా నేత అని స్పష్టం చేశారు. ప్రజలే అవినీతిపరులైతే నేతల నుంచి నీతిని ఎలా ఆశించగలమని ప్రశ్నించారు. మీరు ఓటును రూ.500కి అమ్ముకుంటారు...

వివరాలు 2లో..

## ఈడీ నిఘాలో 17 మంది బాలీవుడ్ సెలబ్రిటీలు

దుబాయిలో మహాదేవ్ గ్యాంబ్లింగ్ యాప్ యజమాని చంద్రశేఖర్ వివాహం

రూ.200 కోట్ల ఖర్చు.. బాలీవుడ్ సెలబ్రిటీలకు భారీగా చెల్లింపులు

విచారణకు రావాలంటూ సమన్లు జారీ చేస్తున్న ఈడీ

వివరాలు 2లో..




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మహాదేవ్ గ్యాంబ్లింగ్ యాప్ యజమాని సౌరభ్ చంద్రశేఖర్ వివాహం ఈ ఏడాది ఫిబ్రవరిలో దుబాయిలో జరిగింది. తన వివాహం కోసం సౌరభ్ రూ.200 కోట్లు ఖర్చు చేసినట్టు ఈడీ అధికారులు తెలుసుకున్నారు. పెళ్లిలో అంత ఖర్చు దేనికి పెట్టారయ్యా? అంటే.. చంద్రశేఖర్ వివాహ ఖర్చులో అధిక భాగం హాజరైన బాలీవుడ్ సెలబ్రిటీల చెల్లింపుల కోసమేనని తెలిసింది. దీంతో 17 మంది బాలీవుడ్ సెలబ్రిటీలకు విచారణకు రావాలంటూ ఈడీ సమన్లు జారీ చేస్తున్నట్టు తెలిసింది. టైగర్ ష్రాఫ్, సన్నీ లియోన్, గాయని నేహా కక్కర్ తదితరులు వివాహానికి హాజరైన వారిలో ఉన్నారు. చంద్రశేఖర్ తన వివాహం కోసం ముంబై నుంచి బాలీవుడ్ సెలబ్రిటీలతోపాటు వెడ్డింగ్ ప్లానర్లు, డెకరేటర్లను రప్పించినట్టు తెలిసింది. సౌరభ్ కు వ్యతిరేకంగా రూ.5,000 కోట్ల మనీలాండరింగ్ కేసును ఈడీ దర్యాప్తు చేస్తోంది. చంద్రశేఖర్, అతడి భాగస్వామి రవి ఉప్పల్ దుబాయి నుంచి ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ యాప్ నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ

## అజేయ కల్లం మాపై ఇలాంటి ఆరోపణలు చేస్తారని ఊహించలేదు

వివేకా హత్య కేసులో సాక్షిగా ఉన్న అజేయ కల్లం

హైకోర్టులో పిటిషన్ వేసిన అజేయ కల్లం

తాను చెప్పిన వివరాలు వక్రీకరించారన్న కల్లం

కౌంటర్ దాఖలు చేసిన సీబీఐ

కల్లం చెప్పిన మాటల ఆడియో రికార్డింగ్ ను కోర్టుకు సమర్పించిన వైనం

వివరాలు 2లో..




## హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో ఎన్ఐఏ సోదాలు

పాతబస్తీ సహా నాలుగు చోట్ల సోదాలు

ఐసిస్ సానుభూతిపరుల కోసం గాలింపు

చెన్నై, కోయంబత్తూరులో కూడా దాడులు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** జాతీయ భద్రతా ఏజెన్సీ (ఎన్ఐఏ) ఈ రోజు దేశవ్యాప్తంగా పలు నగరాల్లో సోదాలు నిర్వహిస్తోంది. చెన్నై, కోయంబత్తూరుతో పాటు హైదరాబాద్ నగరం లోనూ సోదాలు నిర్వహిస్తోంది.

వివరాలు 2లో..




## మేం ఏం చేస్తామో సభలో చెబుతాం



- త్వరలో తెలంగాణలో ఎన్నికలు
- సెప్టెంబరు 17న హైదరాబాదులో కాంగ్రెస్ విజయభేరి సభ
- హాజరవుతున్న సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే
- 6 ప్రధాన హామీలు ఇవ్వనున్న సోనియా!

వివరాలు 2లో..

## బీజేపీ నేతలకు సిగ్గూశరం ఉంటే కృష్ణాలో

# వాటా తేల్చమని మోదీని అడగాలి

**కొల్లాపూర్ :** కాషాయ పార్టీ నేతలపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ధ్వజమెత్తారు. పాలమూరు %-- రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభోత్సవం చేసిన సీఎం కేసీఆర్.. అనంతరం సింగోటం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బస్సులో వస్తున్న సమయంలో ఇద్దరు ముగ్గురు పిల్లలు బీజేపీ జెండా పట్టుకొని బస్సుకు అడ్డం వస్తున్నరు. ఏం తప్పు చేశాను నేను. ఏం మోసం చేశాం. నేను ఒక్క మాట అడుతుతున్న బీజేపీ బిడ్డలను. మీకు సిగ్గూ శరం, చీమునెత్తురు, పౌరుషం ఉంటే.. పెద్ద సిపాయి పార్టీ అని మాట్లాడుతరు. పాలమూరుకు, తెలంగాణకు నీళ్ల గురించి కేంద్రాన్ని అడిగాం. కృష్ణా నదిలో వాటాతేల్చమని ప్రధాని మోదీని కోరాం. ఇంత పెద్ద విశ్వగురువు అని చెప్పుకునే ప్రధాని, మా అంత సిపాయిలు అనే బీజేపీ, ఇక్కడ పెద్ద పెద్ద పోజులు కొట్టే నాయకులు మహబూబ్‌నగర్‌లో ఉన్నరు. వాటా తేల్చేందుకు పదేళ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు రెండు రాష్ట్రాలకు నీళ్లు పంచమని లేఖ రాయించాలి. దానికి మోదీ కుయ్‌మనడు కైమనడు. ఇక్కడ సిగ్గులేని వీల్లు బీజేపీ జెండాలు పట్టుకొని తిరుగుతున్నరు. మీకు బుద్ధి ఉంటే ఢిల్లీకి వెళ్లి కృష్ణా ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయించాలి. మా వాటా కోసం సుప్రీంకోర్టుకు వెళ్లాం. కేంద్రం పిలిపించి సుప్రీకోర్టు కేసును వెనక్కి తీసుకోవాలన్నారు. ఏడాది అయినా అతీగతి లేదు. సిగ్గులేని బీజేపీ నాయకులు మేం జాతీయ ఉపాధ్యక్షులమంటూ అడ్డంపొడువు మాట్లాడుతున్నరు. ప్రజలు వారిని నిలదీయాలి. పాలమూరులో జరిగిన నష్టం చాలు. ఎవరైనా బీజేపీ నాయకులు జెండాలు పట్టుకొని వస్తే నిలదీయాలి. పదేళ్లు అవుతుందా? కృష్ణా ట్రిబ్యునల్‌కు సిఫారసు చేయడం లేదు' అంటూ సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొల్లాపూర్ నియోజకవర్గంపై ముఖ్యమంత్రి కేసీఆర్ వరాల జల్లు కురిపించారు. కొల్లాపూర్ పట్టణం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి రూ. 25 కోట్లు మంజూరు చేస్తున్నానని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. నార్లాపూర్ వద్ద పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించిన అనంతరం కొల్లాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కేసీఆర్ ప్రసంగించారు.

కొల్లాపూర్ పట్టణానికి మంజూరు చేసిన ప్రత్యేక ఫండ్‌తో బ్రహ్మాండంగా మిగిలిన పనులన్నీ చేయాలని కోరుతున్నాను అని కేసీఆర్ తెలిపారు. కొల్లాపూర్‌కు ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని కూడా మంజూరు చేస్తాం. రెండు, మూడు లిఫ్టులు అడిగారు. జిల్ దార్ తిప్ప లిఫ్ట్, బాచారం హై లెవల్ కెనాల్, పసుపుల బ్రాంచ్ కెనాల్ వైడనింగ్, లైనింగ్, మల్లేశ్వరం మినీ లిఫ్ట్ కావాలని అడిగారు. అధికారుల చేత సర్వే చేయించి తప్పకుండా మంజూరు చేస్తాను. రూ. 10 కోట్లతో బోడగట్టు చెక్ డ్యాంకు రేపే జీవో ఇస్తాం. కొల్లాపూర్ వెనుకబడ్డ నియోజకవర్గం కాబట్టి.. ఈ రోజు ప్రకటిస్తున్నాను. సర్పంచ్‌లకు తీపి కబురు చెబుతున్నాను. కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామపంచాయతీకి రూ. 15 లక్షల చొప్పున ప్రత్యేక ఫండ్ మంజూరు చేస్తున్నాను. మంచి కార్యక్రమాలు చేపట్టాలి. మహబూబ్‌నగర్ పట్టణంలో పెద్దగా ఇంజినీరింగ్ కాలేజీలు లేవు. మహబూబ్‌నగర్ పట్టణంలో కూడా జేఎన్‌టీయూ ద్వారా ఇంజినీరింగ్ కాలేజీ మంజూరు చేస్తాం. నన్ను ఎంపీగా చేసి, తెలంగాణను సాధించుకున్నాం. కాబట్టి.. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 1000 ఇండ్ల చొప్పున ఎక్కువ ఇస్తాం. ఆర్డర్లు కూడా ఇచ్చాం. ఆ రకంగా నన్ను ఎంపీగా చేసి, తెలంగాణ సాధించేంత యోధుడిగా చేసినందుకు పాలమూరు ఎప్పుడు నా గుండెల్లో ఉంటుంది. భవిష్యత్‌లో కూడా మీ దీవెన ఉండాలని కోరుకుంటున్నాను అని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

మళ్లీ ఎలక్షన్లు రాంగనే గంటలు పట్టుకొని వస్తరు మేం చేసినం.. ఆరు సందమామలు పెడుతం.. ఏడు సూర్యులను పెడుతం అంటారని సీఎం కేసీఆర్ అన్నారు. కొల్లాపూర్ సింగోటం క్రాస్‌రోడ్డులో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. '70 ఏళ్లు ఏడిచిన పాలమూరును పట్టించుకోలేదే. తెలంగాణను ఊడగొట్టింది ఎవరు? ఇదే కాంగ్రెస్ కాదా? తెలంగాణను ఉద్ధరిస్తా.. నేను దత్తత తీసుకున్నానని చెప్పి.. పునాది రాళ్లు పాతింది తెలుగుదేశం, చంద్రబాబు నాయుడు కాదా? ఎవరైనా సహాయం చేశారా? మనం ఏడ్చిన నాడు.. వలసపోయినాడు.. జిల్లా మొత్తం బొంబాయి బతుకులకు ఆలవాలమైన నాడు.. ఆగమాగమైననాడు ఎవరైనా పట్టించుకున్నాడా? మనం కొట్లాడుకొని.. రాష్ట్రం తెచ్చుకొని ఇప్పుడిప్పుడే బాగుపడుతున్నాం.

మళ్లీ ఆగమైతే గోసపడుతాం. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 50 ఏళ్ల కాంగ్రెస్, 16 ఏళ్ల తెలుగుదేశం పాలనలో మహబూబ్‌నగర్‌కు మెడికల్ కాలేజీ ఇచ్చారా? ఇవాళ ఎన్ని మెడికల్ కాలేజీ ఉన్నయ్. ఐదు మెడికల్ కాలేజీలు ఉన్నయ్. నిన్ననే తొమ్మిది కాలేజీలను ప్రారంభించాం. తెలంగాణ ఈ రోజు సంవత్సరానికి 10వేల మందిని ఉత్పత్తి చేసే రాష్ట్రంగా ఎదిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో జిల్లాకో మెడికల్ కాలేజీ లేదు. మామూలు స్కూల్ ఫీజంతా చెల్లిస్తే ఎంబీబీఎస్ చదువే పరిస్థితి బిడ్డలకు తీసుకువచ్చాం. పేదింటి పిల్లల కోసం బడుల్లో అల్పహారం అందిస్తున్నాం.తమిళనాడులో అధ్యయనం చేయించి.. టిఫిన్, మధ్యాహ్న భోజనం బ్రహ్మాండంగా ఇవ్వాలని జీవో జారీ చేశాం. వైద్య, విద్య, పవర్ రంగంలో ఎక్కో మెట్టు ఎక్కుతూ ముందుకెళ్తున్నాం. ఈ పురోగమని ఆగవద్దు. దేశంలోనే నంబర్ వన్ తలసరి ఆదాయంతో దూసుకెళ్తున్నాం. ఈ పురోగమనం ఆగవద్దు. అభివృద్ధి ఆగవద్దు. ఇప్పుడు వస్తున్నరు. ఆనాడు ఉద్యమ సమయం, వలసపోయిన నాడు ఎవడూ రాలే. కవి గోరటి వెంకన్న పాటల్లో 'వాగు ఎండిపాయెరా.. పెద్ద వాగు ఎండిపాయెరా' అని ఏడ్చాడు. గతంలో దుందుంబి నదిలో దుమ్ము కొట్టుకుపోతుండే.. ఎక్కడ నీళ్ల చుక్క కనిపించేది కాదు. ఇప్పుడు మిషన్ కాకతీయ, చెరువులు బాగు చేసుకున్నాం. వాగులపై చెక్‌డ్యామ్‌లు కట్టుకున్నాం. భూగర్భ జలాలు పెంచుకున్నాం. ఇంకా అభివృద్ధి ముందుకు సాగాలి. అది మీ చేతుల్లోనే ఉంది. ఆగమై పిచ్చోళ్ల మాటలు పట్టుకుంటే.. మళ్లీ మొదటికే వస్తుంది. వైకుంఠ ఆటలో పెద్దపాము మింగినట్లయితది. తస్మాత జాగ్రత్త అని హెచ్చరిస్తున్నా. అయినదానికే సంతోషపడితే కాదు. ఇంకా బ్రహ్మాండంగా బాగుపడాలి. పాత మహబూబ్‌నగర్ జిల్లాలో 14 నియోజకవర్గాల్లో 20లక్షల ఎకరాల్లో నీరుపారాలి.. అది కేసీఆర్ చూడాలి. 20లక్షల ఎకరాల్లో పసిడి పంటలు పండే పాలమూరు జిల్లా కావాలి. అది మన లక్ష్యం. అది సాధించే వరకు, అభివృద్ధి సాధించే వరకు పని చేస్తాం. అప్పటి వరకు మీ అందరి దీవెనలు ఉండాలి.

ఇవాళ ఇంత పెద్ద ప్రాజెక్టు మంజూరు చేసుకొని.. ఇప్పుడు నీళ్లు చూస్తేంటే నా జన్మ ధన్యమైంది. తెలంగాణ కోసం పార్లమెంట్‌లో బిల్లు పాసైన రోజు హృదయం పొంగిపోయిందో.. పాలమూరు పంపు ఆన్ చేసిన తర్వాత నా హృదయం పొంగిపోయింది. సంతోషం అనిపించింది. నేను కోరుకున్నది ఇదే. ఆ నాడు ఎవరూ తేలే. మన తెలంగాణలో తెచ్చుకోవాలనుకున్నాం. తెచ్చుకున్నాం. మనకు జాతి, మతం, కులం లేదు. యావత్ తెలంగాణ బిడ్డలు మనోళ్లే. అందరికీ నీళ్లు రావాలి. బాగుపడాలి. రంగారెడ్డి, వికారాబాద్‌కు కూడా నీళ్లు రావాలి. ఐకమత్యాన్ని కొనసాగించాలి. నీళ్లు వచ్చాయ్ రిజర్వాయర్లు వచ్చాయ్. అందులో వేల టన్నుల చేపలు పండిస్తాం. అవి మత్స్యకారులు, ముదిరాజ్‌లకే హక్కులు ఇస్తాం' అని సీఎం కేసీఆర్ అన్నారు.

# అజేయ కల్లం మాపై ఇలాంటి ఆరోపణలు చేస్తారని ఊహించలేదు

- మొదటి పేజి తరువాయి
విచారణార్థం కాదని సీబీఐ వాదించింది.
ఏపీ ప్రభుత్వంతో అనుబంధాన్ని అజేయ కల్లం కూడా పిటిషన్ లో ఒప్పుకుంటున్నారని వెల్లడించింది. ఈ వ్యవహారంలో అజేయ కల్లం ప్రభావితమైనట్టు సీబీఐ పేర్కొంది. పిటిషన్ లో అజేయ కల్లం పేర్కొన్న అంశాలు 'ఇటీవల కలిగిన ఆలోచనలే' అని సీబీఐ పేర్కొంది. ఈ 'తర్వాత కలిగిన ఆలోచనలు' వల్లే ఆయన వాంగ్మూలం వెనక్కి తీసుకుంటున్నట్టుగా ఉందని వ్యాఖ్యానించింది. ఈ కేసులో కొందరిని ఇరికించే ప్రయత్నమని ఆయన తన వాంగ్మూలంలో చేసిన ఆరోపణలు కల్పితమని సీబీఐ కొట్టిపారేసింది. వివేకా హత్య కేసులో స్వేచ్ఛగా, పారదర్శకంగా దర్యాప్తు చేశామని హైకోర్టుకు స్పష్టం చేసింది. అజేయ కల్లం సహా పలువురు సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేశామని, వివేకా హత్య కేసులో అమాయకులను ఇరికించే ప్రయత్నం చేయలేదని పేర్కొంది. అజేయ కల్లం అంగీకారంతో ఆయన నివాసంలోనే వాంగ్మూలం తీసుకున్నట్టు వివరించింది. వివేకా హత్య కేసులో సాక్షిగా అజేయ కల్లం నుంచి వాంగ్మూలం తీసుకున్నామని, చట్టప్రకారమే వాంగ్మూలం నమోదు చేసి ఆజేయ కల్లంకు చదివి వినిపించామని స్పష్టం చేసింది. అజేయ కల్లం చెప్పిన ప్రతి అక్షరం నమోదు చేశామని, వాంగ్మూలంలో అవసరమైన చోట కొన్ని సవరణలు చేయమన్నారని సీబీఐ తెలిపింది. వాంగ్మూలంలో వాస్తవాలు నమోదు చేసినట్టు అజేయ కల్లం సంతృప్తి వ్యక్తం చేశారని వెల్లడించింది. ఐఏఎస్ గా చేసిన కల్లంకు సీఆర్పీసీ 161 వాంగ్మూలం అంటే ఏమిటి, ఎందుకు ఆ వాంగ్మూలం నమోదు చేస్తారని తెలుసనుకుంటున్నామని సీబీఐ వివరించింది. అయితే ఉన్నట్టుండి దర్యాప్తు అధికారిపై అజేయ కల్లం ఆరోపణలు చేయడం విస్మయం కలిగించిందని, ఆయన ఆరోపణల్లో నిజం లేదని తేల్చి చెప్పింది. కేసు ప్రాసిక్యూషన్ ను దెబ్బతీసే ఉద్దేశంతోనే అజేయ కల్లం పిటిషన్ వేశారని సీబీఐ ఆరోపించింది. తద్వారా ఇతర సాక్షుల్లో అనుమానాలు రేకెత్తించేలా అజేయ కల్లం ప్రయత్నిస్తున్నారని వెల్లడించింది. న్యాయ ప్రక్రియకు ఆటంకం కలిగించేందుకు అజేయ కల్లం ప్రయత్నిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేసింది. అజేయ కల్లం సీబీఐపై ఇలాంటి ఆరోపణలు చేస్తారని ఊహించలేదని ఆశ్చర్యం వ్యక్తం చేసింది. రికార్డుల నుంచి వాంగ్మూలం తొలగించాలని పేర్కొనడం ప్రాసిక్యూషన్ ను పక్కదారి పట్టించడమేనని తెలిపింది. సీనియర్ ఐఏఎస్ అధికారే వెనక్కి తగ్గితే సామాన్య సాక్షుల పరిస్థితి ఏంటని సీబీఐ ప్రశ్నించింది. ట్రయల్ కు ముందు ఇలాంటి పిటిషన్ లు వేసేందుకు ఇది సమయం కాదని పేర్కొంది. ట్రయల్ సమయంలో కల్లంను క్రాస్ ఎగ్జామినేషన్ చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించింది. ధిక్కార వైఖరికి, పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇక, వివేకా హత్య కేసులో దర్యాప్తు ముగిసిందని సీబీఐ ఈ సందర్భంగా న్యాయస్థానానికి తెలియజేసింది.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యశ్రీ పొందండి

అర్హులందరు ప్రభుత్వం అందజేస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులను పొందాలని
పాపిరెడ్డి నగర్ కాలనీ కంటేస్టేడ్ అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. వైట్ రేషన్ కార్డు ఉండి ఇంతకు ముందుకు ఆరోగ్యశ్రీ ఉన్నవారు మరియు వైట్ రేషన్ కార్డు ఉండి ఆరోగ్యశ్రీ లేని వారికి కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులను రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పెంచడం జరుగుతుందని అన్నారు. వైట్ రేషన్ కార్డు అందులో పొందుపరిచిన పేర్లలో ఎవరైతే ఉంటారో వారి యొక్క ఆధార్ కార్డును మరియు ఆధార్ కార్డుకు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్తో వచ్చిన వారికి 3 రోజుల్లో దాదాపు 300 మంది పాపిరెడ్డి నగర్ వాసులకు ఫ్రీ గా పైసా ఖర్చు లేకుండా నిర్వహించారని అన్నారు. అలాగే కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు మరొక రోజు అనగా ఆదివారం నాడు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు రోడ్డు నంబర్ 16 సెంటర్ రోడ్డు శ్రీధర్ రెడ్డి ఆఫీస్ వద్ద కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులు ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ రాజయ్య,డాకురి అక్కి రెడ్డి,ఎడ్ల సంపత్ రెడ్డి,బుగ్గయ్య,లోకేష్



రెడ్డి,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, శరత్ రెడ్డి,రోండ్ల మహేందర్ రెడ్డి, మల్లేశ్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,బాల నరసయ్య, రాజనర్సింహ రెడ్డి, శ్రీకాంత్,కృష్ణారెడ్డి,సునీల్,మైపాల్ రెడ్డి,జైపాల్ రెడ్డి, యాదగిరి వడ్డెర,వెంకట్ రెడ్డి,శంకర్, రంగా రెడ్డి,రామకృష్ణా,రవి, రవీందర్ రెడ్డి,రాజు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఓటుకు డబ్బులు ఇచ్చినవాడే రేపు ఉచిత పథకాలకు ప్రజల నుంచి డబ్బు వసూలు చేస్తాడు

- మొదటి పేజి తరువాయి
మీ గౌరవాన్ని మీ నేత రూ.5 వేలకు అమ్ముకుంటాడు... అంతే తేడా! అని వివరించారు. బిర్యానీకి, మద్యం సీసాలకు ఓటును అమ్ముకునేవారికి నేతలను ప్రశ్నించే అధికారం ఉండదని అన్నారు. ప్రశాంత్ కిశోర్ ఏపీ అధికార పక్షం వైసీపీకి ఎన్నికల వ్యూహకర్త అని తెలిసిందే.

## ఈడీ నిఘాలో 17 మంది బాలీవుడ్ సెలబ్రిటీలు

- మొదటి పేజి తరువాయి
చత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన వారు. వీరి కోసం ఈడీ వేటాడుతోంది. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం చంద్రశేఖర్ 2022లోనూ దుబాయిలో పెద్ద పార్టీ ఒకటి నిర్వహించాడు. ఆ సమయంలో బాలీవుడ్ సెలబ్రిటీలకు రూ.40 కోట్లు చెల్లించాడు. చంద్రశేఖర్ గ్యాంబ్లింగ్ కార్యకలాపాలపై గత డిసెంబర్ నుంచి ఈడీ దర్యాప్తు నిర్వహిస్తుండగా, బాలీవుడ్ తో లింకుల వ్యవహారం తాజాగానే వెలుగు చూసినట్టు తెలిసింది.

## హైదరాబాద్‌కు హోంమంత్రి అమిత్‌షా

- మొదటి పేజి తరువాయి
క్వార్టర్స్ కు బయల్దేరారు. ఈ రాత్రికి సీఆర్ పీఎఫ్ హెడ్ క్వార్టర్స్ లో బస చేయనున్నారు.
ఈ పర్యటనలో అమిత్ షా పలువురు ప్రముఖులతో సమావేశం కానున్నారు.. ఇందులో భాగంగా రాత్రి (సెప్టెంబర్ 16న) సీఆర్ పీఎఫ్ ఆఫీసర్స్ మెస్ లో ప్రముఖ క్రీడాకారిణి పీవీ సింధుతో కేంద్ర మంత్రి అమిత్ షా సమావేశమయ్యారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న తుమ్మల నాగేశ్వరరావు

- మొదటి పేజి తరువాయి
కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి. తుమ్మలతో పాటే ఆయన అనుచరులు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కీలక నేతలు కూడా మరి కొద్ది రోజుల్లోనే హస్తం గూటికి వచ్చే ఛాన్స్ ఉంది. తుమ్మలకు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం టికెట్ ఇచ్చే ఛాన్స్ ఉందని పార్టీ వర్గాలు టాక్. నాగేశ్వరరావు గతంలో ప్రాతినిధ్యం వహించిన పాలేరు టికెట్ కోసం పొంగులేటి ఇప్పటికే అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ రెండు స్థానాల విషయంలో వీరిద్దరి మధ్య సర్దుబాటు చేసేందుకు కాంగ్రెస్ అధిష్టానం ట్రై చేస్తుంది. ఆయన చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ బలం మరింత పెరిగే ఛాన్స్ ఉంది.
ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలను చక్రం తిప్పడంలో తుమ్మల నాగేశ్వరరావుకు మంచి పట్టుంది. తుమ్మలకు బలమైన క్యాడర్ కూడా ఉండటంతో మూడున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల్లో మంత్రి పదవులు చేపట్టారు. అభివృద్ధి పనులపైనే ప్రధానంగా నజర్ పెట్టి జిల్లాపై తనదైన ముద్ర వేసుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో తుమ్మల నాగేశ్వరరావు ప్రభావంతో కాంగ్రెస్‌కు మరిన్నీ సీట్లు పెరిగే ఛాన్స్ ఉందని కాంగ్రెస్ అధిష్ఠానం అంచనా వేస్తోంది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణంలోని కమ్మ సామాజిక వర్గ ఓట్లను కూడా తుమ్మల ప్రభావితం చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూపంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగులుతుండగా.. ఇప్పుడు తుమ్మల కాంగ్రెస్‌లోకి వెళ్లడంతో.. బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలహీన పడవచ్చని రాజకీయ విశ్లేషకులు తెలియజేస్తున్నారు.

## హైదరాబాద్ ఓల్డ్‌సిటీలో ఎన్ఐఏ సోదాలు

- మొదటి పేజి తరువాయి
ఈ రోజు ఉదయం పాతబస్తీ సహా నాలుగుచోట్ల ఎన్ఐఏ అధికారుల సోదాలు జరగడం చర్చనీయాంశమైంది. ఐఎస్ఐ సానుభూతిపరులుగా అనుమానిస్తున్న వారి నివాసాల్లో ఈ రైడ్స్ జరుగుతున్నాయి. వివిధ సంస్థలుగా ఏర్పడి ఐఎస్ఐఎస్ఐ మాడ్యుల్‌లో అనుమానితులు పనిచేస్తున్నట్లు ఎన్ఐఏ గుర్తించింది. ఈ క్రమంలోనే తమిళనాడులోని చెన్నైలో పది ప్రాంతాల్లో, కోయంబత్తూరులో 20 చోట్ల సోదాలు జరుపుతున్నారు. హైదరాబాద్ లో జరిగిన దాడుల్లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మేం ఏం చేస్తామో సభలో చెబుతాం

(సెప్టెంబరు 17) హైదరాబాదు తుక్కుగూడలో కాంగ్రెస్ విజయభేరి సభ నిర్వహిస్తోంది. ఈ సభకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, మల్లికార్జున ఖర్గే వంటి కాంగ్రెస్ అగ్రనేతలు హాజరవుతారని తెలుస్తోంది. మరో రెండు నెలల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ కార్యకలాపాలు ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ సమావేశాలకు హైదరాబాద్ కు వేదికగా ఎంచుకోవడం వెనకున్న కారణం కూడా ఇదే. విజయభేరి సభలో 6 ప్రధాన హామీలను సోనియా గాంధీ ప్రకటించనున్నారు. కాగా, ఆదివారం నాడు జరిగే విజయభేరి సభపై కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. మేం ఏం చేయబోతున్నామో రేపటి సభలో చెబుతామని వెల్లడించారు. తాము చేసేదే చెబుతామని స్పష్టం చేశారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని కొనియాడారు. ఆమె హైదరాబాద్ వచ్చారని, ఆమెకు అందరం స్వాగతం పలికినట్టు వివరించారు. తెలంగాణ ప్రజలు రేపటి సభకు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోమటిరెడ్డి పిలుపునిచ్చారు. ఇక, తెలంగాణలో కేసీఆర్ పతనం మొదలైందని, ఎన్ని హామీలు ఇచ్చినా, ఎంత ప్రయత్నించినా కేసీఆర్ పార్టీ ఓటమి నుంచి తప్పించుకోలేదని అన్నారు.

## కరోనా కన్నా నిఫా ప్రమాదకారి!

కేరళలో నిఫా వైరస్ కేసులు పెరుగుతుండడంపై భారత వైద్య పరిశోధనా మండలి (ఐసీఎంఆర్) ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం కేసుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ ఈ వైరస్ తో మరణాల రేటు ఎక్కువని హెచ్చరించింది. ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి కంటే కూడా నిఫా వైరస్ ఎక్కువ ప్రమాదకారి అని ఐసీఎంఆర్ చీఫ్ డాక్టర్ రాజీవ్ బాహి పేర్కొన్నారు. కరోనాతో మరణాల రేటు కేవలం 3 శాతం మాత్రమే.. నిఫా వైరస్ తో మరణాల రేటు 40 నుంచి 70 శాతం ఉంటుందని చెప్పారు. ఈ క్రమంలోనే కేరళలో వైరస్ కేసులు పెరగడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైరస్ ను ఎదుర్కోవడానికి వ్యాక్సిన్ తయారుచేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. బాధితుల చికిత్సలో ఉపయోగించే మోనోక్లోనల్ యాంటీబాడీ డోసులను ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మందుతో నిఫా బాధితులు కోలుకుంటారని, విదేశాలలో 14 మంది నిఫా బాధితులు కోలుకున్నారని వివరించారు.కేరళలోని కోజికోడ్ లో వైరస్ కేసులు పెరుగుతుండడంతో అధికారులు నియంత్రణ చర్యలు చేపట్టారు. వైరస్ బారిన పడి చనిపోయిన వారి గ్రామంతో పాటు చుట్టుపక్కల తొమ్మిది గ్రామాల్లో కంటైన్ మెంట్ ప్రకటించారు. జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. వైరస్ వ్యాప్తి చెందకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు జిల్లా అధికారులు వివరించారు.

## ఘనంగా గ్రామ ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని తీదేడు గ్రామ ఉపసర్పంచ్, బిజెపి జిల్లా నాయకులు ధరణిపతి రమణారావు గారి జన్మదిన వేడుకల సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో చింతకుంట్ల రాకేష్,కేశగోని రాంబాబు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మొరుపోజు లక్ష్మి పతి, అడ్వాకేట్ బొడ్డు ఆంజనేయులు, రెడ్డి పరమేష్, గంటెల శేఖర్, భూతం శ్రీనివాస్ , సందే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరథి జూనియర్ కళాశాలలో ఎన్విరాన్మెంట్ వర్సెస్ డెవలప్మెంట్ కార్యక్రమం...




**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**జగద్గిరిగుట్ట ఎన్విరాన్మెంట్ వర్సెస్ డెవలప్ మెంట్ కార్యక్రమం చింతల్ లోని భాగ్యరథి జూనియర్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎన్విరాన్మెంట్ వర్సెస్ డెవలప్ మెంట్ కార్యక్రమానికి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ డి. రఘునంద0 హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ఉపయోగించడం వలన కార్బన్ డయాక్సైడ్ పెరిగి మానవాళి ప్రగతికి ఆటంకం కలుగుతుందని విద్యుత్ ఉత్పత్తికి బొగ్గును కాకుండా ఇతర కాలుష్యరహిత తయారీ సాధనాలు సోలార్ విండ్ ఉపయోగించి విద్యుత్తును తయారుచేసి ఆ విద్యుత్తు మానవాళికి ఉపయోగాలకు పరిశ్రమలకు ఉపయోగించినట్లయితే వాతావరణ కాలుష్యం నివారించి మానవ అభివృద్ధికి తోడ్పడిన వాళ్ళము అవుతాము అదేవిధంగా అడవులను నరికి వేయడం వల్ల ముందు తరాల వారికి వినాశనాన్ని తీసుకొచ్చి పెడుతున్నాము వ్యక్తిగతంగా మన వంతు పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి అన్నారు. ఈ ఉపన్యాస అనంతరం విద్యా ర్థులు అడిగిన ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్యరథి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి మరియు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ట్రెజరర్ వరప్రసాద్. ,జిల్లా సెక్రటరీ బురాన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## కల్లుగీత గ్రామ శాఖ అధ్యక్షునిగా గౌని రవి గౌడ్



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలంలోని కుర్మేడు గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు ఓరహోరిగా జరిగాయి. 19 మంది ఎన్నికల బరిలో ఉండగా గౌని రవి 78 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా ముస్తార్ దారి అధ్యక్షుడిగా గౌని రవిని ఎన్నికల అధికారి షణ్ముఖ చారి ప్రకటించారు. అనంతరం కమిటీ సభ్యులు కలిసి ఉపాధ్యక్షుడిగా గజ్జ పర్వతాలను, కార్యదర్శిగా అల్వాల శ్రీకాంత్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా బుర్రి యాదయ్య గౌని కాటంరాజు ముత్తం శేఖర్ రౌతు యాదయ్య గౌని రాములు గజ్జ ఆనంద్ ను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. గౌని రవి మాట్లాడుతూ ఓట్లేసి ఎన్నుకున్నందుకు గౌ?%%ూ

## ఘనంగా రమణారావు జన్మదిన వేడుకలు

- గొడుగు శ్రీనివాస్ యాదవ్
- బీజేపి మండల ఉపాధ్యక్షులు



**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధరణిపతి రమణారావు జన్మదిన వేడుకలో సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు కుక్కుడపు రామకృష్ణ, వెన్న%శీ% శేఖర్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, నల్ల సైదులు, కిరణ్ ముదిరాజ్, తెరట్ పల్లి కిరణ్,, గుండ్లపల్లి లక్ష్మణ్, కొడిదాల శ్రీను సుమన్ , డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డిని కలిసిన గోలిగూడెం గ్రామస్తులు

- గ్రామ సమస్యలను తీరుస్తానన్న ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి
- హర్షం వ్యక్తం చేసిన గోలిగూడెం గ్రామస్తులు



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు బుగ్గ మల్లేశం ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామంలోని పలు సమస్యలను వివరించడం జరిగింది. గ్రామంలోని పలు సమస్యలపై స్పందించిన పైల శేఖర్ రెడ్డి సిసి రోడ్లను కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం హామీ ఇవ్వడం జరిగిందని ఈ మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం బుచ్చిరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి కి హ్యాట్రిక్ సాధించి మంత్రి పదవి చేకూరాలని గ్రామ కార్యకర్తలు నాయకులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఉపాధ్యక్షులు పైల్ల మల్లారెడ్డి, గోలిగూడెం గ్రామ ఉపాధ్యక్షులు మన్నెం వెంకట్ రెడ్డి, మన్నెం జోగి రెడ్డి, పైళ్ల పద్మా రెడ్డి,కంచి శ్రీను, కొంతం ప్రభాకర్ రెడ్డి, పడమటి నరసింహారెడ్డి,కోలన్ వెంకట్ రెడ్డి, కందడి అనంతరెడ్డి,మన్నెం జైపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, సికిలం సుదర్శన్, కంచి యాదయ్య, ఎడమ కొండల్, కంచి శ్రీధర్, కొంతం మధుసూదన్ రెడ్డి, కోలన్ నర్సింహారెడ్డి,పిన్నింటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కన్నెబోయిన యలందర్ యాదవ్ ఎన్నిక



**అడ్డగుడూరు మండల శుభ తెలంగాణ :** అఖిలభారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఆజీంపేట గ్రామానికి చెందిన కన్నబోయిన యలంధర్ యాదవ్ ను ఆ సంఘ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెబోయిన అయోధ్య యాదవులు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా యలందర్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన రాష్ట్ర %డ% జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రానున్న రోజులలో యాదవ సంఘం ఐక్యత కోసం,యాదవులకు రావాల్సిన ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలు అందించడం కోసం తమ వంతుగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్,రాష్ట్ర కార్యదర్శి మంటిపల్లి సతీష్ యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగ శ్రీను యాదవ్,విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పాక సింహాద్రి యాదవ్,ఉపాధ్యక్షుడు వీరాస్వామి యాదవ్, మండల అధ్యక్షుడు లోడంగి మల్లేష్ ప్రధాన కార్యదర్శి శీలా మధు, ముక్కముల శ్రీకాంత్, బాల్లె రాజు,నాయకులు అఖిల్,కదారి అనిల్, కొమురమల్లు,యాదమల్లు,యాదగిరి,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ అలంకరణ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**వైకుంఠం అంటే ఇలానే ఉంటుందా అనే విష్ణు మాయలో ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరుడు కిరీటం, కౌస్తుభం, పుష్పాలతో తిరు నామం, శంఖు, చక్రాలు, కటి వరద హస్తాలు, అందెల గజ్జలు కలిగిన స్వర్ణ పాద పద్మములతో, మకర కుండలాలకు చిలకలను ధరించి, ఎదపై శ్రీదేవి భూదేవిని రకరకాల పుష్పాల హారాలతో నిలుపుకొని స్వామివారి చెంతకు చేరిన పుష్పాలు విరబూసి పరవశించి పోతున్నాయి, ఇదే కదా స్వామి నీ దయ హృదయ మహిమ. కలియుగ వైకుంఠపురం ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయం లో శ్రీనివాసుడి దర్శనం.ఈ సందర్భంగా భక్తులు వారి మనోభావాలు విష్ణు మాయో లేక ఇది కలయా నిజమా అనే విధముగా భగవత్తత్వములో కలిగిస్తున్నారు. వైకుంఠం అంటే ఎక్కడుంటుందో తెలియని మనకు ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్ లోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో స్వామివారి అలంకరణ చూస్తున్నప్పుడు వైకుంఠమంటే ఇదేనేమో ఇలానే ఉంటుందేమో అనే విధముగా శ్రీ వైకుంఠ లోకం చూపిస్తున్నారు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు అని వారు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ బి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకున్నామని అనంతరం అన్న ప్రసాద వితరణ గావించామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వేంకటరమణాచార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్,శ్రీవారి సేవ భక్తబృందం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ విజయభేరిని విజయవంతం చేయాలి

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్



**వలిగొండ శుభ తెలంగాణ :**ఆదివారం రోజున జరగబోయే సమావేశాలకు విచ్చేస్తున్నటువంటి సోనియా గాంధీ గారికి రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ,ప్రియాంక గాంధీ తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అధ్యక్షతన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ వెలిమినేటి సురేష్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో స్వాగతం పలకడం జరిగింది. అదేవిధంగా ఆదివారం రోజున సోనియా గాంధీ విజయభేరి సభను విజయవంతం చేయాలని భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్ అహ్మద్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగండ్ల సుధాకర్ ముత్యాల మనోజ్ యాదవ్ ,వంగాల వెంకన్న జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ ,అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ ,తదితరులు పాల్గొన్నారు ..

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ రావు







**శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులు కష్టాలు పడుతున్నారని అందుకు అనుగుణంగా విభిన్న కార్యక్రమాలతో జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యచరణ ప్రణాళికలు చేపట్టబోతున్నట్లు తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేంద్రరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంత జర్నలిస్టులకు హెల్త్ కార్డులతో పాటు ఇండ్ల స్థలాల కోసం పోరాడుతామని చెప్పారు అయితే గతంలో ఉన్న ఫెడరేషన్ లో కొద్దిగా మార్పులు చేసి ప్రస్తుతం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గా మార్చడం జరిగిందని అన్నారు . ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూటెంకి ప్రభాకర్ ను రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్గా షేక్ మహబూబ్ ను రాష్ట్ర కోశాధికారి , మమత ను నియమించడం జరిగిందని జితేందర్ రావు చెప్పారు. అలాగే ఈ ఫెడరేషన్ లో ఉన్న కొంతమంది సభ్యులను నూతనంగా చేర్చుకొని రాష్ట్ర బాధ్యులతో పాటుగా ఆయా జిల్లాల బాధ్యతలను కూడా అప్పగించడం జరిగిందని జితేందర్ రావు పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఆయా జిల్లా పాత కమిటీలతో పాటుగా లేని జిల్లాలలో కొత్త కమిటీలను ఏర్పాటు చేసి ఫెడరేషన్ బలోపేతం చేస్తామని ఆయన చెప్పారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కొత్తగా నియమించిన రాష్ట్ర బాడిని ఆయన ప్రకటించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో ఓజోన్ రక్షణ దినోత్సవం




**ఎల్బీనగర్, శుభ తెలంగాణ :**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఓజోన్ పోర రక్షణ దినోత్సవానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. జ్యోత్స్న ప్రభ అధ్యక్షత వహించారు ఓజోన్ పొరను రక్షించే బాధ్యత భవిష్యత్ తరాలు అయిన విద్యార్థులదే అని హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కళాశాలలోని అన్ని సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన ఓజోన్ రక్షణ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ ఓజోన్ పొర మానవాళిని ఒక గొడుగులా రక్షిస్తుందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని పేర్కొన్నారు. ఓజోన్ పొర పల్చబడడం వలన క్యాన్సర్, అంధత్వం, చర్మ వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. ఓజోన్ పొరను కాపాడాలి అంటే ప్రతి మనిషి తనవంతు బాధ్యతగా విరివిగా మొక్కలు నాటాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగం అధ్యక్షుడు డా. డీవీ రావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, అధ్యాపకులు జి. నరేందర్ రెడ్డి, డా. టి. శ్రీనివాసులు, ఆవేస్ మొయుద్దీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- నాలుగవ రోజుకు చేరిన కార్మికుల రిలే నిరాహార దీక్షలు
- వంటకార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి
- మండల అధ్యక్షురాలు యు వరలక్ష్మి




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కార్మిక మండల అధ్యక్షురాలు యు వరలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు అధ్యక్షురాలు యు వరలక్ష్మి ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా నాలుగు రోజుల నుండి చేస్తున్న రిలే నిరాహార దీక్ష శనివారం నాలుగవ రోజుకి చేరింది .ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలు నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని సకాలంలో అందిస్తూ కార్మికులుగా పనిచేస్తున్న వంట కార్మికులకు ఎటువంటి గౌరవ వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం 18000 ఇచ్చేవరకు ఈ దీక్షను కొనసాగిస్తామని తెలిపారు. మరోవైపు సీఎం కేసీఆర్ ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఉదయం అల్పాహారం ఇచ్చేలా జీవో విడుదల చేశారు, కానీ అది కూడా మధ్యాహ్నం భోజనాలు తయారుచేసే చేసే వంట కార్మికులకు పెనుబారంగా మారిందని అన్నారు. కొత్తగా వచ్చిన జీవో ప్రకారం విద్యార్థులకు అల్పాహారం ఇచ్చినట్లయితే మధ్యాహ్న భోజనం తయారు చేసే వంట కార్మికులకు ప్రభుత్వం వారు రోజువారి కనీస వేతనాన్ని ఇవ్వాలని కోరారు ప్రభుత్వం విద్యార్థులకు కేవలం బియ్యం మాత్రమే సప్లై చేస్తున్నారని ,మిగతా కూరగాయలు, వంట నూనెలు,వంట సరుకులు, కోడిగుడ్లు,వంటకు కావలసిన ఇతర సమానులను మొత్తం కూడా తామే సమకూర్చుకుంటున్నామని వాటి ద్వారానే విద్యార్థులకు సకాలంలో మధ్యాహ్నం భోజనాన్ని అందించగలుగుతున్నామని అన్నారు. కానీ ప్రభుత్వం తమకు ఎలాంటి ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి భద్రత సౌకర్యాలను తమ కార్మికులకు అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పది నెలలుగా తమకు చెల్లించాల్సిన ప్రభుత్వ బకాయిలు ఇంతవరకు అందలేదని అన్నారు. దీనితో కార్మికులకు కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారిందని అన్నారు. అలాగే ప్రభుత్వం తమకు చెల్లించే వెయ్యి రూపాయల గౌరవ వేతనం కూడా పది నెలల నుండి ఇంతవరకు చెల్లించలేదని తెలియజేశారు. అయితే సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వంట కార్మికులకు అదనంగా 3000 రూపాయల గౌరవ వేతనాన్ని పెంచి జీవో కూడా ఇచ్చినారని ఇచ్చిన జీవో ప్రకారం కూడా తమకు వేతనాలు అందడం లేదని వాపోయారు. బిల్లులు రాకపోవడం వలన తమకు వంట చేయడం కష్టంగా మారిందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలను కల్పిస్తూ సకాలంలో బిల్లులు వచ్చేటట్టు చూసి తమకు న్యాయం చేయాలని కోరారు. విద్యార్థులకు అల్పాహారం, రాగిజావ చేసినందుకు గాను కార్మికులకు కనీస గౌరవ వేతనాన్ని నెలకు 18 వేల రూపాయలు ఇచ్చేవరకు ఈ దీక్షలు చేపడతామని కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు యు వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్ మంజుల, కార్యదర్శి డి మమత, అనిత, శోభ, సంధ్యారాణి, విజయ, కామరత, వంటకాలు కార్మికులు తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దీవిస్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం.

- మట్టి గణపతి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడండి
- అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**మట్టి గణపతి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య గౌడ్ కోరారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని అంకిరెడ్డి గూడెంలో దివిస్ లేబొరేటరీస్ కంపెనీ, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం నల్గొండ వారు సంయుక్తంగా కలిసి శనివారం ఏర్పాటుచేసిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భక్తులు ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలు తయారు చేసుకొని పూజించాలని కోరారు. రంగులతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ లతో తయారు చేసిన వాటిని వాడవద్దని సూచించారు. వాటిని వాడటం వలన పర్యావరణ కాలుష్యానికి కారకులమవుతాయని అందరూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం- పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే నినాదాన్ని ఇచ్చారు. అనంతరం మండల కేంద్ర పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో కూడా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ జి హేమంత్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్ ల చేతుల మీదుగా ప్రజలకు మట్టి విగ్రహాలను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, దీవిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, కే శివప్రసాద్, సిహెచ్ వీరయ్య, కంపెనీ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ చెక్కును లబ్ధిదారుకు అందించిన



ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**(కంగ్టి, శుభ తెలంగాణ :**కంగ్టి మండల పరిధిలోని భీంప్రా గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తు నాయక్ తాండకు చెందిన రాథోడ్ వెంకట్ నాయక్ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురిఅయ్యాయి గుర్రంతో పాటుగా మరణించినందున విద్యుత్ శాఖ ద్వారా మంజురైన చెక్కును శనివారం రోజు నారాయణఖేడ్ లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ ద్వారా 5,00,000/- రూపాయల చెక్కు ను లబ్ధిదారు అయిన భార్య రాథోడ్ వాలు బాయికి అందించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటుగా నారాయణఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్,నాయకులు చంద్ర శేఖర్,కొమ్ము శేఖర్ తదితరులు ఉన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహమే.

**ఇల్లందు శుభ తెలంగాణ :**1948 సెప్టెంబర్ 17 నా తెలంగాణకు జరిగింది విద్రోహమే అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ఆధ్వర్యంలో ఇల్లందు డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ఏ సాంబ మాట్లాడుతూ.......

1947నా దేశంలో అధికార మార్పిడి జరిగినప్పటికీ తెలంగాణ మాత్రం నిజాం నవాబు పరిపాలనలోనే ఉందని, నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా దేశ్ ముఖ్, దొరల, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగం తిరగబడి వేల ఎకరాల భూములను పేద ప్రజలు స్వాధీనం చేసుకున్నారని ఈ క్రమంలో సంస్థానాల విలీనం పేరుతో యూనియన్ సైన్యాలు తెలంగాణలోకి ప్రవేశించగా, ఇటు రైతుల తిరుగుబాటు ఆటు యూనియన్ సైన్యాల మోహరింపులు తట్టుకోలేని నిజాం నవాబు యూనియన్ సైన్యాలకు లొంగిపోయాడని ఎంతోమంది తెలంగాణ రైతులను ఊచకోసిన సైన్యాధ్యక్షుడు కాసిం రాజ్వీ కూడ లొంగిపోగ ఈ ఇద్దరిని నాటి దేశపాలకులు ఎంత




గౌరవప్రదంగా దేశం దాటించారని సంస్థానాల విలీన కోసం వచ్చిన యూనియన్ సైన్యాలు వెన్నుదురుగాకుండా రైతాంగ ఉద్యమాన్ని తీవ్రంగా అణిచివేస్తూ రైతులపై దాడులను తీవ్రతరం చేసిందని దొరలకు, భూస్వాములకు అండగా ఉంటూ ప్రజలు సాధిమచుకున్నా భూములను తిరిగి దొరలకు అందేలా చేశాయని స్వేచ్ఛ, స్వతంత్ర పరిపాలన దిశగా పోవాల్సినా మారిందన్నారు

ఈ సదస్సుకు పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి జె గణేష్ అధ్యక్షత వహించగా నాయకులు శివ, రాజు, కౌశిక్, సిద్దు, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం.

- జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**(ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో శుభ తెలంగాణ :** కొమురం భీం జిల్లా// వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కుతో కలిసి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుందామని అన్నారు. అన్ని పండుగలను అన్ని వర్గాల ప్రజలు మతసామరస్యంతో కలిసికట్టుగా వేడుకగా నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తాము చేసే పని ప్రారంభించే ముందు ఎలాంటి విఘ్నాలు కలగవద్దని వినాయకుడిని పూజిస్తారని, మన జిల్లాలో ప్రారంభించే ప్రతి



అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎలాంటి విఘ్నాలు కలగకుండా సకాలంలో పూర్తి కావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని, నివారణ దిశగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని కోరారు. పర్యావరణ సంరక్షణ కోసం జిల్లాలో కాలుష్య నివారణ సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం మట్టి గణపతుల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు వినతి



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**చౌటుప్పల్ మండలం నేలపట్ల నుంచి నక్కలగూడెం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఎంపీటీసీ పరిధిలోని నేలపట్ల, కుంట్ల గూడెం గ్రామాల ప్రజలు, రైతులు నక్కలగూడెం గ్రామం మీదుగా వెళ్లేవారని పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు పూర్వం నుంచి తమ వ్యవసాయ యంత్రాలు ఈ రోడ్డుపై ప్రయాణం సాగించేవని పేర్కొన్నారు. గ్రామస్తుల అన్ని రకాల పనుల సౌకర్యార్థం నేలపట్ల గ్రామం నుంచి నక్కలగూడెం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి త్వరలోనే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు తదితరులున్నారు.

## నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**శుభ తెలంగాణ :** నేతాజీ సర్వీస్ టీం ఆధ్వర్యంలో గీసుకొండ మండలంలోని రెడ్డిపాలెం కు చెందిన కథ. ఉపేందర్. కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఉపేందర్ తల్లిదండ్రులను. నేతాజీ సర్వీస్ టీం పరామర్శించి పోలేపాక సలోమాన్ పుట్టినరోజు సందర్భంగా. 25 కిలోల బియ్యం. నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. వెంకటయ్య. నాగలక్ష్మి సురేఖ సలోమాన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. బరుపాటి అనిల్ కుమార్ . పరిగి వెంకటేష్. శేఖర్ ఉన్నారు.




## గీసుకొండ పరిధిలో గృహలక్ష్మి పథకం ఇళ్లకు భూమి పూజ




**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గృహ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన ఇళ్లకు శనివారం గీసిగొండ పరిధిలో ఆ గ్రామానికి చెందిన దౌడు బాబు. అదే గ్రామానికి చెందిన పలువురు ప్రముఖుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు గా. కాసూరి నవీన భూమి పూజ కార్యక్రమంలో హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ న్యాయవాది గా నియమితులైన గుడిపూరి వెంకటేశ్వర్ రావు కు ఘన సన్మానం...

బిషప్ దుర్గం ప్రభాకర్...
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు..



**శుభ తెలంగాణ :** సూర్యాపేట పట్టణ కేంద్రం లోని విద్యా నగర్ నందు గుడిపూరి వెంకటేశ్వర్ రావు నివాసం లో ఆయన ను కలిసి ఇటీవల కాలంలో ప్రభుత్వ న్యాయవాది గా గుడిపురి వెంకటేశ్వర్ రావు నియమితులైన సందర్భంగా వారికీ శాలువా, పూలమాల తో, స్విట్స్ అందించి ఘనంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ తరుపున వారిని సత్కరించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది, నిగర్వి, స్నేహశీలీ, మృదుస్వభావి, అన్నీ సామాజిక వర్గాల మన్ననలు పొందిన వ్యక్తి , గత 36 సంవత్సరాలనుండి ప్రజలకు సేవలందించి గొప్ప పేరు తెచ్చుకున్నారని, వారికీ పి . పి.గా ప్రభుత్వం నియమించడం పట్ల వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చార్లెట్ హోం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు ప్రత్యేక ప్రార్ధన చేశారు, ఈ కార్యక్రమం లో చివ్వేంల మండలం పాస్టర్స్ అధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్, ఆత్మకూర్ యస్ సీనియర్ పాస్టర్ జలగం జేమ్స్, పంది మార్క్,చెట్టుపల్లి దేవయ్య,బానోత్ సుధాకర్, దారావత్ సాంసన్ నాయక్, శ్యాగ యాకోబు, కొమ్ము హోసన్నా తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ ని ప్రకటించాలి.

- అన్ని రంగాల్లో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి.
- నిరుద్యోగ భృతిని చెల్లిస్తామని యువతను మోసం చేస్తున్న ప్రభుత్వం.



**టేకులపల్లి శుభ తెలంగాణ :**శనివారం ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వినతి పత్రం అందిస్తూ ఈ సందర్భంగా పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి గత పదిహేళ్లుగా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో లక్ష 30 వేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉంటే దానిని భర్తీ చేయకుండా కాంట్రాక్టు,అవుట్సోర్సింగు తదితర పేర్లతో నడిపిస్తున్నదని విమర్శించారు.ఎన్నికల సందర్భంగా టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని,నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు రూ.3116లు నిరుద్యోగ భృతిగా చెల్లిస్తానని పేర్కొన్నప్పటికీ ఉద్యోగాలు ఇవ్వలేదు నిరుద్యోగ భృతిని చెల్లించకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు.
కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల. భానుచందర్, నాయకులు భూక్య. లక్ష్మణ్, కిషన్, సత్యం, ప్రణయ్, విజయ్, కళ్యాణి, విజయ తదితరులు పాల్గొన్నారు

# వృద్ధదంపతులకు కెవిఎస్ సేవాట్రస్ట్ చేయూత

- కొండమడుగు శ్రవణ్ కుమార్



**చౌటుప్పల్. శుభ తెలంగాణ :** కొడుకు, కూతురులు గత ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతితో ఈ దంపతులకి తీరని శోకం మిగిలింది. వృద్ధులు కూలినాలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ తంగడపల్లి 15వ వార్డులో నివాసం ఉంటున్న పులకరం కాటయ్య కమలమ్మ వృద్ధ దంపతులు. వీరికి కుమారుడు ఊశన్, కూతుర్లు దేవేంద్ర, సునీత సంతానం ఉండగా, కొడుకు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వృద్ధ దంపతులకు కుమారుడుని కోల్పోయిన శోకం తీరక ముందే ఇద్దరు కూతుర్లు కూడా మృతి చెంది వీరికి నా అనే వారే కరువైయ్యారు. అండదండ ఎవరూ లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత రెండు నెలలుగా భర్తకి చేతగాక, భార్యకి కండ్లు కనిపించక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న సేవా ట్రస్ట్ సభ్యులు దాసరి శివ కేవీఎస్, సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండమడుగు శ్రవణ్ కుమార్ కి శనివారం తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే శ్రవణ్ కుమార్ స్పందించారు. ఈ దంపతులకి బియ్యం, నిత్యవసర సరుకులు సేవా ట్రస్ట్ సభ్యులతో దాత ఉదరి ప్రేమ్ రాజ్ ఆయన తండ్రి కీర్తిశేషులు ఊదరి ఊశయ్య జ్ఞాపకార్థంగా అందజేశారు. రానున్న రోజుల్లో కూడా వీరికి అండగా ఉంటానని శ్రవణ్ తెలిపారు. వీరికి ప్రతినెల కెవిఎస్ సేవా ట్రస్ట్ నుండి బియ్యం, నిత్యవసర సరుకులు అందిస్తానని తెలిపారు.

# కాలుష్య నివారణతోనే ఓజోన్ పొరను కాపాడుకోగలం

- ట్రినిటీ పాఠశాలలో అవగాహన సదస్సు
- ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**కాలుష్య నియంత్రణతోనే ఓజోన్ పొరను కాపాడుకోగలం అని ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ అన్నారు శనివారం ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్లో నిర్వహించిన అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలు శ్యామల నాగ సేనరెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలోనే కాలుష్య నివారణ చర్యలు జరిగినప్పుడు ఓజోన్ పొరను తో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోగలుగుతామని అన్నారు. పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థ కాలుష్యాలను నివారణ చర్యలు చేపట్టి పర్యావరణ అనుకూలతకు పాటుపడి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాలుష్య కారకాలు పెరిగిపోతే మానవ మనుగడకు పెను ప్రమాదంగా కాలుష్యం మారనుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ స్కూల్ యజమాన్యం కె.వి.బి కృష్ణారావు,ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,మైలుగోని సత్యనారాయణ,మన్నె శివరాణి,చంద్రిక,ఊదరి శ్యామ్,ఆరుట్ల లింగస్వామి, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలలో మండపాలు ఏర్పాటు కోసం పోలీస్ స్టేషన్లో తప్పనిసరి తెలియజేయాలి

- భువనగిరి ఏసీపి సైరెడ్డి వెంకట్ రెడ్డి
- వినాయక చవితి పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి
- నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత
- మండపాలల్లో ఎలక్ట్రిక్ హీటర్లు, ఎలక్ట్రిక్ స్టౌవ్ లు, బాణాసంచాలను వాడరాదు
- పోలీసుల సలహాలు, సూచనలు తప్పక పాటించాలి



**వలిగొండ శుభ తెలంగాణ :**వినాయక చవితి వచ్చేస్తుంది. ఇక మండపాల సందడి మొదలుకానుంది. చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ఘనంగా జరుపుకుంటారు. కోలాటాలు, భజనలతో 10 రోజులు పల్లెలు పట్టణాలలో పండగ వాతావరణం నెలకొంటుంది. వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహ ప్రతిష్ట పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి భువనగిరి పోలీసులు తెలిపిన లింకులో నమోదు చేసుకుని ఒక సెట్ జిరాక్స్ ను సంబంధిత పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని దీనివలన మండపాల దగ్గర పోలీసు వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సరైన భద్రత ఏర్పాట్లను చేయడానికి అవకాశం ఉంటుందని భువనగిరి ఏసీపీ సైరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు దృష్టిలో ఉంచుకొని గణేష్ ఉత్సవ కమిటీల వారు, మండపాలు ఏర్పాటు చేసేవారు పాటించవలసిన నియమ నిబంధనలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, సలహాలు, సూచనలను ఆయన అందజేశారు. వినాయక విగ్రహాన్ని మండపాల్లో ప్రతిష్టించాలి అనుకునేవారు పోలీసు వారు సూచించిన వెబ్ సైట్( police portal.tspo licegov.in/in dex ) లో అప్లై చేసుకోవాలని సూచించారు. విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. పోలీసు వారు సూచించిన నియమాలను ఎవరైనా అతిక్రమిస్తే కమిటీ మెంబర్లు, నిర్వాహకులు, సంబంధిత వ్యక్తులపై పోలీసు వారు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారన్న విషయాన్ని గమనించాలన్నారు. మండపాలు ఏర్పాటు చేసేవారు పాటించవలసిన సలహాలు, సూచనలు తెలియజేశారు.
పంచాయతీ, మున్సిపాలిటీ, నగరపాలక సంస్థ లేదా ప్రైవేట్ స్థలాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకుంటే సంబంధిత స్థల యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.
వీటితోపాటు ఫైర్, విద్యుత్ శాఖలకు తెలియజేయాలి. ఆయా విభాగాలు సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పందిళ్లు, మండపాలు వద్ద ముందస్తుగా ఇసుక మరియు నీళ్లను నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి.
– పందిళ్లు, మండపాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రకాశవంతమైన లైట్లు, విద్యుత్ వైర్ల వినియోగంలో తగు జాగ్రత్తలు వహించాలి. ఎలక్ట్రిక్ షాట్ సర్క్యూట్ జరగకుండా వైరింగ్ లను నిపుణులచే జాగ్రత్తగా చేయించుకోవాలి.
– గణేష్ ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం వినాయక విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలపడంతోపాటు, ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు తెలపాలి.
– పందిళ్లు, మండపాల వద్ద శబ్ద కాలుష్య క్రమబద్ధీకరణ మరియు నిబంధనల –2000 యాక్ట్ ప్రకారం లౌడ్ స్పీకర్లను భక్తులకు, ప్రజలకు ఆటంకం కలిగించకుండా తక్కువ శబ్దంతో వాడాలి .ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను వాడాలి, తర్వాత శుద్ధ కాలుష్యం కలిగించే విధంగా లౌడ్ స్పీకర్లు పెట్టి రాత్రివేళ ప్రజల విశ్రాంతికి భంగం కలిగించరాదు. వివాదాస్పద స్థలాలలో మండపాలు ఏర్పాటు చేసుకోరాదు.
రాత్రివేళల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు తప్పక ఒకరు లేదా ఇద్దరు కాపలా ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలి. రాత్రి సమయంలో పందిళ్లు, మండపాలలో విలువైన వస్తువులను ఉంచరాదు.
వినాయక పందిళ్లు మండపాలు గాని వినాయక విగ్రహం పెట్టే ప్రదేశం గాని ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా రోడ్డుపైన ఉండరాదు. రోడ్డుపై అంబులెన్సు వెళ్లే విధంగా చూసుకోవాలి.
బ్యానర్లు ఫ్లెక్సీలను రోడ్డుపైన అడ్డదిడ్డంగా కట్టి రాకపోకలకు అంతరాయం కలిగించరాదు. వినాయక చవితి ఉత్సవాల సమయంలో బాణ సంచాలను ఉపయోగించరాదు.
ఊరేగింపు సమయంలో పోలీసు వారికి తెలియజేయాలి . ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా వేషధారణలు వేయరాదు. ఎక్కువ శబ్దం వచ్చే డీ.జే తదితర శబ్ద కాలుష్యలకు అనుమతి లేదు.
వినాయక ఉత్సవ కమిటీ మెంబర్లు నిమజ్జనానికి ఉపయోగించే వాహనం యొక్క స్థితిని గమనించి మంచి కండిషన్లో ఉండే బండిని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి అనుభవం కలిగిన డ్రైవర్లను ఉపయోగించాలి.
– పందిళ్ళ వద్ద ఊరేగింపు సమయంలో అనుచిత ప్రదర్శనలు, అసభ్యనాట్య ప్రదర్శనలు జరగకుండా అలాగే మద్యం సేవించిన వారు లేకుండా చూసుకోవాలి. వారి వల్ల భక్తులకు ఆటంకం కలగకుండా అల్లర్లు జరగకుండా ఉండేవిధంగా ఉత్సవ కమిటీలు నిర్వాహకులు తగు బాధ్యత వహించాలి. శాంతియుత వాతావరణంలో పూజలు నిర్వహించుకోవాలి.
– నిమజ్జనం ఊరేగింపునకు అనుమతించిన సమయం, నిమజ్జనంకు కేటాయించిన ప్రదేశం, ఊరేగింపునకు కేటాయించిన మార్గములలో నిబంధనలను కచ్చితంగా పాటించాలి.
– ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా రద్దీని నివారించేందుకు, భద్రత కొరకు తగినంతమందిని కమిటీ సభ్యులను ఉత్సవ నిర్వహకులు ఏర్పాటు చేసుకోవాలి.
– వినాయక విగ్రహం ఏర్పాటు దగ్గర నుండి నిమజ్జనం వరకు జరిగే పూజలు వేడుకల సందర్భంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణం లో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలి.
– ఆ ప్రదేశాలలో కరెంట్ సౌకర్యంతోపాటు, మంటలను ఆర్పే వస్తువులను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. రెవెన్యూ ,పంచాయతీ, మున్సిపాలిటీ విభాగాలతో సమన్వయం చేసుకొని ఎలాంటి ఇబ్బంది కలగకుండా వేడుకలను ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ముగించుకోవాలని నిర్వాహకులకు భక్తులకు భువనగిరి ఏసిపి సైరెడ్డి వెంకట్ రెడ్డి తెలుపుతూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో చీరల పంపిణి




**శుభ తెలంగాణ :**ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దవంగర మండలంలోని నాలుగు సెంటర్ లలో మూడవ బ్యాచ్ కు చెందిన 200 మంది మహిళలకు శనివారం రోజున పెద్దవంగర మండలం కేంద్రంలోని రైతు వేదికలో ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళాలకు చీరలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేసిన.. ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్–పర్సన్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు.
ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మీరామచంద్రయ్య శర్మ, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి,జడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి, ఎంపీటీసీ సభ్యులు ఎదునూరి శ్రీనివాస్, మండల %దీ=రా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుదీర్, గ్రామ %దీ=రా% పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, %జజ% సుధాకర్,ట్రైనర్లు కన్నె స్వప్న,అనూష,అనపురం రాణి, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# కల్లుగీత కార్మికుల మహాధర్నా ప్రతుల ఆవిష్కరణ



**శుభ తెలంగాణ :**)పెద్దవంగర మండల కేంద్రంలో గౌడన్నలు కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ శనివారం రోజున మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండల కేంద్రంలోని పెద్ద వంగర మండల అధ్యక్షులు అనపురం రవి అధ్యక్షతన జరిగింది. ఈ ఆవిష్కరణకు జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న పోస్టర్ ఆవిష్కరణ చేశారు, వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గౌడ కార్మికులు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది.రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని ,సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023–24 బడ్జెట్ లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో %ఖు=% ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర 18 డిమాండ్లు పరిష్కారం చేయాలని అన్నారు. 2023 సెప్టెంబర్ 22 న (శుక్రవారం) హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది గీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కమిటీ సభ్యులు దోమ్మటి సోమయ్య,పెద్ద వంగర మండల కార్యదర్శి కోయేటి యాకయ్య అనపురం సోమింద్రి, బొమ్మర వెంకన్న,రాచకొండ వెంకన్న,పొడి శెట్టి అంజయ్య, మొగులగాని హరీష్, సుధగాని యాకయ్య,మద్దెల గురువయ్య,అనపురం యాకయ్య, రాయిపెల్లి యాకయ్య బొమ్మెర అరవయ్య,బొమ్మెర శ్రీను అనపురం కమలాకర్,అనపురం చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు..

# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన



మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్

**పెద్దవంగర మండల శుభ తెలంగాణ :**శనివారం రోజున పెద్ద వంగర మండలం, పెద్ద వంగర గ్రామం లో ముద్దరబోయిన రాములు(82) అనారోగ్యం కారణంగా మృతి చెందారు విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్ద సాని సురేష్ సంఘటన స్థలానికి చేరుకొని రాములు భౌతికగాయానికి పూల మాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి ఆర్థిక సాయం చేశారు. వారు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీ పెద్ద దిక్కున కోల్పోవడం చాలా దురదృష్టకరం అని మీకు మీ కుటుంబానికి ఏటువంటి కష్టం వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, బీ సీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, పెద్ద వంగర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, ముద్దసాని రవి, చిలుకా దేవేంద్ర, ఎడవెల్లి సతీష్ రెడ్డి, చిలుక సంపత్, బెదద యాకయ్య, ముద్దరబోయిన ఎల్లయ్య, బోజ చెంబయ్య, ముద్రబోయిన ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడు కుందాం

- మట్టి గణపతినే పూజిద్దాం రంగు విగ్రహాలు మానేద్దాం
- మల్లికార్జున హై స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి



**శుభ తెలంగాణ :**మట్టి గణపతి విగ్రహాలనే వాడుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అని మల్లికార్జున హై స్కూల్ కరస్పాండెంట్ మారేపల్లి మల్లారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం విద్యానగర్ లోని మల్లికార్జున హై స్కూల్ లోని విద్యార్థులకు మట్టి గణపతి యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ మట్టి గణపతిని తయారు చేసే విధానాన్ని శనివారం విద్యార్థులకు చూపించారు. మట్టి గణపతిని ప్రతిష్టించడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చని వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతి ఇంట్లో మట్టి గణపతిని పూజించి, అనంతరం ఇంటిలోనే నిమజ్జనం చేసుకోవచ్చునని తెలిపారు. చాలాకాలంగా పర్యావరణ శాస్త్రవేత్తలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను వాడటం మంచిది కాదని తెలిపారని గుర్తు చేశారు. రంగు విగ్రహాలను వాడటం వలన నీరు కలుషితం చెంది మానవులకు, నీటిలో నివసించే జీవాలకు హాని కలుగుతుందని తెలిపారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నిర్మూలించడంతోపాటు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. మట్టి గణపతి వల్ల పర్యావరణానికి ఎలాంటి ముప్పు హాని ఉండదని విద్యార్థులకు సూచించారు. రంగు విగ్రహాలను వాడటం వల్ల జల కాలుష్యం, వాయు కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. అందువల్ల ప్రజలందరూ వినాయక చవితి సందర్భంగా పూజించే వినాయకులను మట్టితో తయారుచేసిన గణపతులను మాత్రమే వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి మల్లారెడ్డి, తోటలక్ష్మి దేవి, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరి సభను జయప్రదం చేయాలి

- కార్యకర్తలకు పిలుపినిచ్చిన హనుమండ్ల ఝాన్సీ రెడ్డి




**శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గం,పెద్ద వంగర మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో,తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన తల్లి సోనియమ్మ ఈనెల 17న హైదరాబాదులోని తుక్కుగూడలో రాజీవ్ గాంధీ ప్రాంగణం లో నిర్వహించే విజయభేరి సభ కు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నందున ఆరు దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కాంక్షను నెరవేర్చిన తల్లి సోనియమ్మకు బాసటగా నిలిచేందుకు వారికి కృతజ్ఞతలు తెలపడం కోసం పాలకుర్తి నియోజకవర్గంలోని నలుమూలల నుండి ప్రజలు భారీ ఎత్తున కదిలి ఘన స్వాగతం పలకాల్సిందిగా పాలకుర్తి నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ అభిమానులకు, రైతన్నలకు, విద్యార్థులకు, కార్మికులకు, కర్షకులకు మేధావులకు పిలుపునిచ్చిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని సకల వర్గాలు పలికే స్వాగతం ఢిల్లీ వరకు చేరాలని, తల్లి సోనియమ్మ పట్ల విశ్వాసాన్ని, విధేయతను చూపించాల్సిన సమయం ఆసన్నమైనదని ,ఏ ఆకాంక్ష కొరకైతే సోనియమ్మ తెలంగాణను ప్రకటించారో ఆ ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రతి కార్యకర్త ఈ మూడు నెలలు కష్టపడి పనిచేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేలా కృషి చేసి తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారికి బహుమతిగా ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఇదే సభా వేదికగా రానున్న ఎన్నికలలో సోనియమ్మ ప్రతి కుటుంబ సంక్షేమం కోసం 5 గ్యారెంటీ స్కీం ను ప్రకటిస్తారని వారు జరగబోయే తుక్కుగూడ విజయభేరి అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయగలరని తెలిపారు.

ఈ పత్రికా సమావేశంలో పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్ద సాని సురేష్, ఉపాధ్యక్షులు రంగ మురళి గౌడ్ చిన్న వంగర ఎంపీటీసీ మెట్టు నగేష్, పెద్ద వంగర పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, నియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, రెడ్డి కుంట తండా సర్పంచ్ జగ్గు నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్ ఓరిగంటి సతీష్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కమలాకర్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు స్వామి, పెద్దవంగర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య, దంతాలపల్లి రవి, బండారి వెంకన్న, వేణు, ఆవుల మహేష్, ప్రబతి సంతోష్, తాటిపాముల సంపత్ శ్రీనాథ్, శ్రీరామ్ సాంబి, వినోద్, ముత్తినేని సోమన్న, పంతులు నాయక్, ఉప్పలయ్య, భాస్కర్, రామ్ చరణ్, రవి తదితరులు పాల్గొన్నారు

# నారా చంద్రబాబు నాయుడుని తక్షణమే విడుదల చేయాలి

- ఎండి హన్నుబాయి ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీలు
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బడుగు లక్ష్మయ్య




**చౌటుప్పల్. శుభ తెలంగాణ :**ఎటువంటి ఆధారాలు లేకుండా మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం సరైన విధానం కాదని తక్షణమే చంద్రబాబు నాయుడు విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బడుగు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎండి హన్నూబాయ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వద్దనున్న జాతీయ రహదారి వరకు నిరసన, ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బడుగు లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను ఆనాడు అసెంబ్లీ ఆమోదం ఏర్పాటు చేసిన సంస్థని తెలిపారు. ఇందులో చంద్రబాబు నాయుడికి ఎటువంటి ప్రమేయం లేదని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సంస్థ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు .ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తండ్రి వైఎస్ఆర్ కూడా చంద్రబాబు నాయుడు పై 26 కేసులు పెట్టిన ఇప్పటికి అవి నిరూపణ కాలేకపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ పార్టీ కార్యదర్శి సిలివేరు నరసింహ, నాయకులు నల్ల పర్వతాలు, మారగొని అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నూనె వెంకటేశం, గట్టు లింగస్వామి, బొడ్డు రామదాసు ,బత్తుల శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ని సందర్శించిన కర్ణాటక డిప్యూటీ సీఎం



**శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను సందర్శించిన కర్ణాటక డిప్యూటి ముఖ్యమంత్రి,పీసీసీ ప్రెసిడెంట్ డీకే శివకుమార్. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సి డబ్ల్యూ సి సమావేశానికి వస్తున్న సందర్భంగా స్వాగతం పలికిన సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,జంగయ్య యాదవ్,డాక్టర్ గడ్డం శ్రీనివాస్. ఈ సందర్భంగా వారిని జవహర్ నగర్ కార్పోరేషన్ లో ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశిలించటానికి తీసుక వెళ్లి అక్కడ ఉన్న రాంకీ సంస్థ నిర్వహిస్తున్న పవర్ ప్లాంట్ ను పరిశిలించి, దాని నుండి వస్తున్న వ్యర్థాల గురించి తెలుసుకోవడం జరిగింది. రాంకీ సంస్థ యాజమాన్యం ద్వారా సిటీ నలుమూలల నుండి చెత్తను ఎలా తీసుకొస్తున్నారో, ఆ చెత్త ద్వారా పవర్ ప్లాంట్ నుంచి కరెంటు మరియు ఎరువులు తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, జంగయ్య యాదవ్, డాక్టర్ గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాచ్ బుక్ చేస్తే ఏం పార్సల్ వచ్చిందో తెలుసా....!!

**న్యూస్ ఇండియా** చింతపల్లి మండలం లోని కుర్మేడు గ్రామంలో గండేటి నాగారాజు అనే వ్యక్తి ఆన్‌లైన్‌లో రిస్ట్ వాచ్ బుక్ చేస్తే పార్శిల్లో వెయిట్ లాస్ ఆయిల్ వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు ఐదు రోజుల క్రితం ఇన్స్టాగ్రామ్ ఆన్‌లైన్ ఈ కామర్స్‌సైట్ ఫ్లిప్‌కార్ట్‌లో రూ.1499చెల్లించి రిస్ట్‌వాచ్ బుక్ చేశాడు. శనివారం తీరా పార్శిల్ ఇంటికి వచ్చిన అనంతరం ఆనందంతో తెరిచి చూడగా వాచ్‌కి బదులు వెయిట్ లాస్ ఆయిల్ కనిపించాయని ఆవేదన వ్యక్తం చేశాడు. రోజురోజుకి ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.



# టీచర్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం



**టేకులపల్లి శుభ తెలంగాణ :**టీఎస్ టి టి ఎఫ్ తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ బయ్యారం మండలం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధులుగా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాలోత్ శివనాయక్ ఉపాధ్యక్షులు వంకుడోత్ హథిరామ్ నాయక్ విశిష్ట అతిధులుగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ బానోత్ వీరు నాయక్ లంబాడా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. రాజకుమార్ జాదవ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గుగులోత్ రవీందర్ నాయక్ హాజరై వారు మాట్లాడుతూ జి . ఓ నేం:3 పై కార్యాచరణ ప్రకటించడం జరిగింది ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్స్ ఏజెన్సీ టూ ఏజెన్సీ ప్లేయన్ టూ ప్లేయన్ జరగాలని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అములు చేయాలనీ 5త్ %డ%6త్ షెడ్యూల్ ప్రాంతంలో ఏజెన్సీ గిరిజనులకు 100% రిక్రూట్మెంట్ తో పాటు ప్రమోషన్స్ కూడా కల్పించిందని తెలియజేయసారు లేని పక్షంలో గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు దశల వారి పోరాటం చేయడానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్య నాయక్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగన్న మండల అధ్యక్షులు భద్రు నాయక్ ప్రధాన కార్యదర్శి రామారావు ఉపాధ్యాయులు శ్రీను శంకర్ బిచ్చా మహిళా ఉపధ్యాయులు తార కుమారి తదితరులు పాలుగోన్నారు

# కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేద్దాం

- పులిగిల్ల గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డేమాన్ దేవేందర్
- గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్సం భాస్కర్

**వలిగొండ శుభ తెలంగాణ :**తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నేతృత్వంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత %డ% తెలంగాణ ప్రధాత. సోనియాగాంధీ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సంధర్భంగా...తెలంగాణ బిడ్డలుగా ఆ తల్లి రుణం తీర్చుకొనేందుకు....రా....కదిలిరా..కదంతొక్కు విజయగమ్యం తుక్కుగూడకై.. హైదరాబాద్ 17న జరగనున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి. ఈ యొక్క భారీ బహిరంగ సభకు భువనగిరి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కదిలి రావాలని ప్రతి ఒక్క కార్యకర్త తెలంగాణ ఇచ్చిన సోనియా మరణం తీర్చుకునేందుకు కదిలి ఆమె సందేశాన్ని ఆలకించవలసిందిగా అన్నారు. ప్రతి గ్రామం నుండి వందలాదిమంది వాహనాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా సభకు హాజరవ్వాలని ఆయన కార్యకర్తలను తెలియజేశారు.

# అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**శుభ తెలంగాణ :** పాలకుర్తి నియోజకవర్గం,పెద్ద వంగర మండల కేంద్రంలో గత ఆరు రోజులుగా అంగన్వాడీ టీచర్స్ ఆయాలు కళ్లకు గంతలు కట్టుకొని చేస్తున్న నిరవధిక సమ్మె మద్దతు గా శనివారం రోజున పెద్ద వంగర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దసాని సురేష్ ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలోని అంగన్వాడి టీచర్లు ఆయాలు చేసే పని ఎంతో విలువైనది అటువంటి వారిని గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా ప్రకటించాలని వారి జీతం 26 వేల జీతం ఇవ్వాలని అన్నారు. ఈ హామీలు నెరవేర్చని యెడల కాంగ్రెస్ పార్టీ అంగన్వాడి సిబ్బందికి ఎల్లప్పుడూ వారి పక్షాన పోరాడడానికి సిద్ధం అని అన్నారు, వారికి మద్దతు తెలుపుతూ అంగన్వాడి సిబ్బందికి తోటకూర శ్రీనివాస్ వారి సొంత ఖర్చులతో పండ్లు పాలు వాటర్ బాటిల్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు, ఓరిగంటి సతీష్, చిన్న వంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గు నాయక్, పెద్దవంగర పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కరుణాకర్, పెద్దవంగర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గద్దల స్వామి, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్,యూత్ ఉపాధ్యక్షులు పబ్బతి సంతోష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎలకల సమ్మయ్య గౌడ్, కొండ్రాతి శ్రీనాథ్ తాటిపాముల సంపత్, పంతులు నాయక్, శ్రీరామ్ సంబీ రామ్ చరణ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# వచ్చే పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి



**శుభ తెలంగాణ :**తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల తహసీల్దార్ కార్యాలయం ముందు మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి మరియు మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఈ నెల 18 నుండి 22వరకు జరుగబోయే పార్లమెంట్ సమావేశం లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జి పాల్వాయి బాలయ్య మాదిగ డిమాండ్ చేశారు బి జె పి ప్రభుత్వం మేము అది కారం లోకి వస్తే 100 రోజులోనే వర్గీకరణ బిల్లు ప్రవేశ పెడుతాం అని మాయమాటలు చెప్పిగద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు బిల్లు పెట్టనందుకు మాదిగ లు మాదిగ ఉపకులాలు బి జె పి ప్రభుత్వానికి తగిన బుద్ది చెపుతారని మాట్లాడినారు ఈ కార్యక్రమం లో మద్దిరాల మండల కొఆర్థి నేటర్ బర్పటి నాగరాజు మాదిగ మండల నాయకులు బర్పటి రాజశేఖర్ మాదిగ ధర్మారాపు రామచంద్రు మాదిగ ధర్మారాపు సుధాకర్ మాదిగ పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com